# బీసీ రిజర్వేషన్‌లపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం

## తేది - 06.09.2014

పార్లమెంటులో, రాష్ట్ర శాసనసభలో వెనుకబడిన తరగతుల వారికి 33.33% సీట్లను రిజర్వు చేయమని,

కేంద్రంలో బీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీల సాధికారత కొరకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో బీసీల అభ్యున్నతికి ఉప ప్రణాళికను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో 25% నిధులు కేటాయించమని,

జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించమని,

దేశంలో వెనుకబడిన తరగతుల జనాభా గణన చేపట్టమని,

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.